సిద్ధీపురంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నంగం జూన్ 5 ప్రభాతవార్త నంగం మండలం సిద్ధీపురం గ్రామానికి చెందిన రాపూరు శ్రీనయ్య (47) శుక్రవారం విద్యుత్ షాకుకు గురై మృతి చెందాడు. ఇంట్లో పనిచేస్తు కమ్ములు ఎత్తుతున్న సమయంలో ప్రమాదవశాత్తు మెయిన్ విద్యుత్ తీగలను తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికి మృతి చెంది వున్నాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాధచాయలు అలముకున్నాయి.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

కండలేరులో 37.750 టీయంసీల నీటిమట్టం

రాపూరు, జూన్ 5, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయానికి 37.750 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 1280 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 715 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2045 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

గెలుపే లక్ష్యం : ప్రతి ఓటుపై దృష్టి

- ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో నిర్వహించిన క్లస్టర్ సమావేశంలో ఆమె మాట్లాడారు.

❖ గ్రామాల్లో కొత్తగా నమోదైన ఓట్లు, ఓటర్ల జాబితాలను బీఎల్వోలు, బీఎల్ఏలు, నాయకులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయవంతానికి సహకరించిన క్లస్టర్ నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

❖ ప్రతి నెలలో 25 రోజులు జిల్లా పార్టీ కార్యాలయం, నివాసంలో అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉన్న నాయకులు, ప్రజలు నేరుగా కలవవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటాలని, ఇంధన పొదుపు కోసం వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

❖ ఈస్టర్న్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్లు రామిరెడ్డి విజయ భాను రెడ్డి,పూండ్ల అచ్యుత్ రెడ్డి, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ఆవుల వాసు, చెముకుల కృష్ణ చైతన్య, ఓగు నాగేశ్వరరావు, సత్తివేలు సత్యం రెడ్డి,తుమ్మల లక్ష్మయ్య, మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, సమాధి శ్రీనివాసులు,దూది విజయ రాఘవన్, చేవూరు రాంప్రసాద్, సింహాద్రి అయ్యప్ప, జగన్మోహన్,ఇనగంటి సురేందర్ రెడ్డి, శ్రీహరికోట గోపి, రవిబాబు, ఆవుల రవిచంద్ర, సున్నపు పాపారావు, బీఎల్వోలు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్చార్జీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 నిర్వహణ

- జిల్లాలో యోగాంధ్ర - 2026 కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- ఈ నెల 7న స్వర్ణాల చెరువు, 8న మైపాడు బీచ్‌లో యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర - 2026 వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాతవార్త : ఈ నెల 21న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా చేపట్టనున్న యోగాంధ్ర 2026 కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సూచించారు.శుక్రవారం సాయంత్రం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో యోగాంధ్ర 2026 కార్యక్రమాల నిర్వహణ, ఏర్పాట్లు, రిజిస్ట్రేషన్లు, ప్రజల భాగస్వామ్యంపై జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలకు యోగాను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర 2026 కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆనందాన్ని అందించే యోగాను ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం చేయాలనే ఉద్దేశంతో విస్తృత కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. జూన్ 21న నెల్లూరులోని ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి ప్రధాన యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి ముందుగా జిల్లాలోని పలు ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జూన్ 7న స్వర్ణాల చెరువు, జూన్ 8న మైపాడు బీచ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా కార్యక్రమాలు, జూన్ 16న రామతీర్థం బీచ్, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 7 నుంచి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో విద్యాశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం, వార్డులో యోగా బృందాలను ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని ఆదేశించారు. జిల్లాలోని మాస్టర్ ట్రైనర్లు, శిక్షకులు, విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు పెద్ద సంఖ్యలో యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. యోగాంధ్ర 2026 వెబ్‌సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు పూర్తి సహకారం అందించాలని తెలిపారు.జిల్లా స్థాయిలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి కార్యక్రమాల పురోగతిన పర్యవేక్షించాలని, అన్ని శాఖలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులను సూచించారు. యోగాంధ్ర - 2026 కార్యక్రమాల నిర్వహణపై శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఎంపీడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో యోగాంధ్ర - 2026 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ నాగరాజు కుమారి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, ఆయుష్ వైద్యులు శ్రీనివాసరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలం ఊటుకూరు ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, శాఖల వారీగా పరిశీలించి పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆమె అన్నారు. కార్యక్రమంలో రామిరెడ్డి విజయభాను రెడ్డి,బెజవాడ వంశీకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు 7 శాతం వడ్డీతో పంట రుణాలు

- లాభాల బాటలో ఎన్డీసీసీబీ బ్యాంక్
- చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి

నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాతవార్త : వ్యవసాయ భూమి కొనుగోలు కోసం రూ. 20 లక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తున్నట్టు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. మెట్టుకూరు ధనుంజయ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నెల్లూరులోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో పాలకవర్గ.. మహాజన సభ సమావేశాలు జరిగాయి. సమావేశాలను ఉద్దేశించి బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ 1918లో కార్యకలాపాలను ప్రారంభించిన నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 108 సంవత్సరాలుగా రైతులకు.. ఇతరులకు సేవలందిస్తుందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 23 బ్రాంచ్‌లను 82 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్యాంక్ లావాదేవీలు ఈ ఏడాది మార్చి 31కి రూ. 2733.67 కోట్లుగా పేర్కొన్న ఆయన రూ. 568.98 కోట్ల రూపాయలు డిపాజిట్లు కలిగి ఉన్నామన్నారు.

లాభాలబాటల జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లాభాల బాటలో ఉందని పేర్కొన్న మెట్టుకూరు ధనుంజయ రెడ్డి 2025 - 26 సంవత్సరం మార్చినాటికి రూ. 8.92 కోట్ల రూపాయలు లాభాలు ఆర్జించామన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేటును ఇవ్వడం జరుగుతుందన్న ఆయన రూ.15 లక్షలు అంతకన్నా ఎక్కువ డిపాజిట్లపై అదనంగా వడ్డీ కూడా అందిస్తున్నామన్నారు. ఏడాది బ్యాంక్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తక్కువ వడ్డీ రేటును రుణ గ్రహీతలకు అంటే 7 శాతం వడ్డీతో పంట రుణాలను అందజేస్తున్నామన్నారు.

భూముల కొనుగోలుకై రుణాలు ఇక ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వ్యవసాయ భూమి కొనుగోలు కోసం రుణాలు మంజూరు చేస్తున్నామన్న బ్యాంకు చైర్మన్ ఇందుకోసం వసుంధర అనే నూతన పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఈ పలక క్రింద చిన్న కారు రైతులు వ్యవసాయ భూమి కొనుగోలు కోసం రూ. 20 లక్షల రూపాయల వరకు రుణాలు పొందవచ్చన్నారు. అలాగే వ్యవసాయ పరిశ్రమకు వ్యక్తులకు వారి సొంత సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకై బ్యాంక్ అగ్రి క్లినిక్ అగ్రి బిజినెస్ సెంటర్స్ అని కొత్త రుణ పథకాలను కూడా ప్రవేశపెట్టామన్నారు. ఇక బంగారు ఆభరణాలను తాకట్టులో పెట్టుకొని విరివిగా రుణాలు ఇస్తున్నామన్న ఆయన ఆ విధంగా ఇప్పటికే రూ. 773.96 కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చామన్నారు. డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం గ్రామకు కు రూ. 9500 రూపాయల వరకు రుణాలు ఇస్తున్నట్టు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే చిన్న సూక్ష్మ మధ్యతర పరిశ్రమలు ఏర్పాటుకు గృహ నిర్మాణాలు కొనుగోలుకు రుణాలు అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. సొసైటీల ద్వారా కేసిసి విధానంలో స్వల్ప కాలిక రుణాలు తీసుకున్న రైతులకు ఏదైనా ప్రమాదం జరిగితే అతి తక్కువ ప్రీమియం రూ. 19.90 రూపాయలతో రెండు లక్షల రూపాయల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం స్వనిధి.. సిహెచ్ పథకాల క్రింద వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేస్తున్న ఆయన అదే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో కష్టం హైరింగ్ సెంటర్ ఏర్పాటుకు రుణాలు అందజేస్తుమన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 650 రైతు భరోసా కేంద్రాలలో 552 కేంద్రాలకు గాను 460 కష్టం హైరింగ్ సెంటర్ల గ్రూపులకు రూ. 20.67 కోట్లు రుణాలుగా అందజేశామన్నారు. రుణాల వసూళ్ల లోనూ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ముందంజలో ఉందన్న ఆయన ఏడాది మార్చి నాటికి రుణాల వసూలు శాతం 92.16 శాతంగా ఉందన్నారు.

11 సొసైటీలలో పెట్రోల్ బంకులు ఏర్పాటు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో జిల్లాలోని 11 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్న మెట్టుకూరు ధనుంజయ రెడ్డి ఇందులో భాగంగా మొదటి విడతలో సంగం మారెమ్మ రెడ్డిపాలెం, పడుగుపాడులలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేశామన్న ఆయన పొదలకూరు.. చిల్లకూరు.. వెంకటగిరి లలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయన్నారు. ఇక జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కి సంబంధించి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇప్పటికే 23 బ్రాంచ్ లు ఉండగా త్వరలోనే కొత్తగా కొత్తూరు, కాకుపల్లి, ఇందుకూరుపేట, డక్కిలిలలో బ్యాంక్‌లు ఏర్పాటువి చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

గోడౌన్లకు మౌలిక సదుపాయాలు సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పరిధిలో ఉన్న 69 గోడౌన్లకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నామన్నారు. గోడౌన్ల వద్ద అప్రోచ్ రోడ్లు డ్వామా నిధులతో విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు జడ్పీ నిధులతో చేసేలా జిల్లా కలెక్టర్ ఇటీవలే ఆదేశాలు జారీ చేశారన్నారు. కాగా బ్యాంకింగ్ ఆర్థిక రంగాలలో విశేష అనుభవం కలిగిన కెఎన్ఎన్వి సుబ్బారావు, డీవీ. ప్రభాకర్ రావులను బ్యాంక్ ప్రొఫెషనల్ డైరెక్టర్లుగా నియమించారు. కాగా ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ గంగోడు నాగేశ్వరరావు, బ్యాంక్ సీఈవో శ్రీనివాసరావు, నాబార్డ్ డీడీఎం బాబు, ఆప్కాబ్ డిజిఎం సురేంద్రబాబు, ఎస్డీసీసీబీ జనరల్ మేనేజర్ సరిత, డిప్యూటీ జనరల్ మేనేజర్లు ఉషారాణి, దయాకర్ రెడ్డి, నాగేంద్రకుమారి తదితరులతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని సొసైటీల చైర్మన్లు సీఈవోలు పాల్గొన్నారు.

కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త-వైద్యం కిమ్స్ హాస్పిటల్స్ నెల్లూరు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా ఉదయం 6 గంటలకు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నగర మున్సిపల్ కమీషనర్ వై.ఓ.నందన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు, ప్రకృతిని సిబ్బంది, ఇతర ఉద్యోగులు 200 మంది పాల్గొని విజయవంతం చేసారు. పర్యావరణ పరిరక్షణ, ప్రకృతిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కిమ్స్ హాస్పిటల్ ప్రతినిధులు, సిబ్బంది, ఇతర ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని మొత్తంగా 100 మొక్కలను స్టేడియం ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా వై.ఓ.నందన్ నెల్లూరు నగర మున్సిపల్ కమీషనర్ స్థానికంగా మొక్కలు నాటి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనేది మన అందరి బాధ్యత అని పర్యావరణాన్ని కాపాడుకోవడంలో తదుపరి కృషి చేయాలని తద్వారా నెల్లూరు నగరం పచ్చదనంతో విలసిల్లాలని ప్రశంసించారు. వర్షాలు సమృద్ధిగా కురవడానికి కూడా మన చుట్టూ పచ్చదనం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా భావించి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ద్వారా మానవ ఉనికికి ఎటువంటి హాని కలగకుండా కాపాడటంలో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని తెలిపారు. పర్యావరణాన్ని పాడు చేయడం ద్వారా ఎదుర్కొనే సమస్యల గురించి వివరించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో పర్యావరణాన్ని కాపాడుకోడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటోందని కోరారు. మరింత పచ్చదనం పెంచేందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. పాల్గొన్న పలువురు మొక్కల సంరక్షణకు అవసరమైన బాధ్యతను, ప్రకృతిని పరిరక్షించాలనే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న ప్రముఖులు హెచ్.ఓ.డి కార్డియాలజీ డాక్టర్ సీ.హెచ్. శ్రీనివాస రాజు, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి. సాహిత్ కిరణ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ బి. ప్రసాద్, సీనియర్ సర్జన్ డాక్టర్ ఏస్. శ్రీనివాసులు, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్. మోహన సాయి శారద, వర్యాణాలజిస్ట్ డాక్టర్ అవినాష్ రావు, డెర్మటాలజిస్ట్ డాక్టర్ శివ రెడ్డి, యూరిన్ నగర్ విపి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ ప్రియ లక్ష్మి, సిలికాన్ సిఒ డాక్టర్ భరత్ కుమార్ బండి, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్. శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

సంగంలో గంజాయి బ్యాచ్ వీరంగం

హడలిపోయిన ప్రజలు

సంగం జూన్ 5 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలో కొంతమంది యువకు గంజాయి మత్తులో అర్ధరాత్రి వీరంగం సృష్టించారు. గంజాయి సేవించి అర్ధరాత్రి సమయంలో కర్రలు చేతబూని వాహనాలు ధ్వంసం చేశారు. ద్విచక్రవాహనదారులను గాయపరచారు. భయంభోళనకు గురైన ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు.

SEIL కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవ

నెల్లూరు,జూన్ 5, ప్రభాతవార్త -వైద్యం కార్మికులకు న్యాయం జరిగేలా రెండు రోజులుగా విస్తృతంగా చర్చలు జరుపుతున్న సోమిరెడ్డి నిన్న సీఐటీయూ నాయకులతో పాటు కార్మికులతో సమావేశమై వారి సమస్యలన్నీ క్షుణ్ణంగా తెలుసుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నెల్లూరు ఆర్ & బీ అతిథి గృహంలో రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డితో పాటు ఆర్డీఓ నాగ అనూష, డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డితో కలసి సీఐటీయూ నాయకులు గోగుల శ్రీనివాసులు. అజయ్ కుమార్, కార్మికుల ప్రతినిధులతో చర్చలు సాయంత్రం SEIL కంపెనీ ప్రతినిధులతో సమావేశమై పలు సమస్యల పరిష్కారానికి ఒప్పించిన సోమిరెడ్డి మిగిలిన సమస్యల పరిష్కారం దిశగా కొనసాగుతున్న చర్చలు.

నెల్లూరులో దివంగత ప్రజానేతకు ఘన నివాళి

నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త -వైద్యం హోం శాఖ, ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి ఆనం వెంకటరెడ్డి 31వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నెల్లూరు ఆనం వెంకటరెడ్డి సర్కిల్లో సంతపేటలోని ఆనం రామనారాయణ రెడ్డి నివాసంలో ఏసీ నగర్లోని సమాధుల వద్ద దివంగత ప్రజా నాయకునికి అభిమానులు, నాయకులు, కుటుంబసభ్యులు ఘన నివాళి అర్పించారు. నెల్లూరు జిల్లా ప్రజలకు వారు అందించిన సేవలను స్మరిస్తూ పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తనయ లీలా కైవల్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ఆర్డీవోగా

ఎం.అరుణ కుమారి

గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త గూడూరు ఆర్డీవోగా మందపాటి అరుణకుమారి శుక్రవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ మీద గూడూరు ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మహిళపై దాడి - పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన

సీతారామపురం, జూన్ 5, ప్రభాతవార్త : సీతారామపురం మండలం దేవమ్మ చెరువు గ్రామంలో రెండు వర్గాల మధ్య ఇటీవల కొద్ది రోజులుగా జరుగుతున్న వివాదాల నేపథ్యంలో గురువారం రాత్రి చిల్లకూరు లక్ష్మీదేవి అనే మహిళ కుటుంబం పైకి మరో వర్గం దాడి చేయ డంతో ఆమె తలకు తీవ్రగాయమైంది.వెంటనే 108 ద్వారా ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించారు.దాడి ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబసభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సీతారామపురం పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు.

బిజెపి మండల పదాధికారుల సమావేశం

– పలు కీలక తీర్మానాలు నిడిముసలిలో ఘనంగా నిర్వహణ– అజెండా అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

ఇందుకూరుపేట, జూన్ 5, ప్రభాతవార్త: ఇందుకూ రుపేట మండలం నిడిముసలి గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల పదాధికారుల సమావేశం ఘనంగా జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డి.ఎస్. పరశురామ్, బిజెపి సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాబోయే సేవా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు.

సమావేశంలో ఆమోదించిన ముఖ్య అజెండా అంశాలు: అమ్మ పేరిట మొక్కలు: జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ`అమ్మ పేరిట ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.

వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు: జూన్ 8 నుండి 14వ తేదీ వరకు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మండలంలోని 50 మంది ప్రముఖ వ్యక్తులను కలిసి వారి వివరాలను సేకరించనున్నారు.

జనతా వారధి: ప్రతి శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగే`జనతా వారధి కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

మన్ కీ బాత్: ప్రతి నెల మూడో వారం శక్తి కేంద్ర ప్రముఖులతో`మన్ కీ బాత్‌పై చర్చించి, నాలుగో వారం ఆదివారం ఉదయం 11:30 గంటలకు కార్యక్రమాన్నివీక్షించి, ఆ వివరాలను`సరళ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు.

– అంతర్జాతీయ యోగా దినోత్సవం: జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించనున్నారు.

సరళ యాప్ వినియోగం: మండల సమావేశానికి హాజరైన వారి అటెండెన్స్‌ను సరళ యాప్‌లో నమోదు చేయడంతో పాటు పార్టీ సంస్థాగత బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. పై అజెండాలోని అన్ని అంశాలను మండల పదాధికారులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ రెడ్డి, సుదీప్ రెడ్డి, పరందామయ్య, సురేష్, ప్రసాద్, శరత్, రాంబాబు, అనిల్ కుమార్, రమేష్ రెడ్డి, సునీల్ అహ్మద్, సాజిద్, మొగలయ్య, లలితమ్మ, కిషోర్, ప్రభాకర్, శివకృష్ణ, రామలింగయ్య స్వామి, జనార్దన్ రెడ్డి, శివకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వేదగిరిపై పర్యావరణ దినోత్సవం

నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 5, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ మండలం, నరసింహకొండ పై వేదగిరి క్షేత్రముగా వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భముగా నరసింహకొం డపై దేవత వృక్షముల మొక్కలను నాటినట్లు దేవస్థానము కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వారి సోదరులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశములతో మొక్కలను నాటినట్లు దేవస్థానము కార్యనిర్వహణాధికారి తెలిపారు. సదరు మొక్కలను కాపాడే బాధ్యత తనతో పాటు సిబ్బంది అందరు తీసుకోవాలని తగు చర్యలు తీసుకొన్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భముగా నెల్లూరులోని అటవీ శాఖాధికారులు నుండి కొన్ని రకాల మొక్కలను కార్యనిర్వహణాధికారి తెచ్చి నరసింహకొండపై నాటినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానము అర్చక స్వాములు మాధవగిరి కృష్ణమాచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఏఆర్ ఏఎస్పీగా పివి అప్పారావు

నెల్లూరు–క్రైమ్, జూన్ 5, ప్రభాతవార్త: నెల్లూరు ఏఎస్పీ (ఏఆర్)గా పివి అప్పారావును నియమిస్తూ హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఎస్పీ మునిరాజా బదిలీ అయిన తర్వాత ఈ స్థానం గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. దీంతో ఎక్కడకు ఏ ఆర్ ఏఎస్పీగా అప్పారావును నూతనంగా నియమించారు. అలాగే హోంగార్డ్స్ డీఎస్పీగా తిరుపతిలో పని చేస్తున్న రామకృష్ణను నెల్లూరుకు బదిలీ చేశారు. గతం ఇక్కడ పనిచేస్తున్న వెంకటరమణ పదోన్నతి రావడంతో బదిలీ అయ్యారు. అప్పటినుండి ఈ స్థానం ఖాళీగా ఉంది. గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న రెండు ప్రధానమైన పోలీస్ పోస్టులను భర్తీ చేయడం గమనార్హం.

మొక్కలు నాటిన జై జవాన్ కల్చరల్ అకాడమి

కావలి, జూన్ 5, ప్రభాతవార్త ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని కావలికి చెందిన జై జవాన్ కల్చరల్ అకాడమి అధినేత్రి ఎం. జమున తన స్వగృహం నందు విద్యార్థినీ, విద్యార్థులతో కలసి శుక్రవారం మొక్కలు నాటడం వస్త్ర సంచుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుని జమున మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, చిన్న వయసు నుండే పిల్లలకు మొక్కలు నాటడానికి అలావాటు చేసుకోవాలని ప్లాస్టిక్ వ్యర్థాలను వాడకుండా వస్త్ర సంచులను మాత్రమే వాడాలని విద్యార్థులతో పాటు ప్రజలలో అవగాహన కల్పించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్వహించే పర్యావరణ పరిరక్షన బాటలోనే తాము కూడా నడుస్తామని తెలియజేశారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, చెట్లను పెంచండి పచ్చదనాన్ని కాపాడండి అనే నినాదాలు చేస్తూ తమ విద్యార్థినులతో కలసి నేటి పర్యవరణ దినోత్సవాన్ని విజయవంతంగా చిత్రలేఖనాన్ని పర్యవరణ సంబందించిన గేయాలను ఆలపించారు. కొందరు విద్యార్థులు పకృతికి సంబందించిన కొన్ని పాటలకు నృత్యాన్ని అభినయించారు.

సంగంలో మలేరియా మాసోత్సవాలు

సంగం జూన్ 5 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలో జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు వైద్యధికారి ఆద్వర్యంలో సంగంలో మలేరియా మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతు ఇంటిలో గత పాత వస్తువులు ఖాళీ టైర్లలలో, సీసాలలో ,పూలకుండాలలో వారానికి ఒకసారి ఇంట్లో శుభ్రం చేసుకో వాలని సూచించారు. ఈనెల 30వ తేది వరకు మలేరియా మాసోత్సవాలు జరుపుకుంటామని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి శిక్షణలో డిప్యూటీ ఎంపీడీవోకు ప్రథమ బహుమతి

వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త: ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2026 ఘన వ్యర్థాల నిర్వహణ పై శుక్రవారం నెల్లూరులో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో వింజమూరు డిప్యూటీ ఎంపీడీవో, వింజమూరు మేజర్ పంచాయతీ అభివృద్ధి అధికారి కె. రామారావు ప్రథమ బహుమతి సాధించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి హాజరైన ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ 2026 అమలు, చెత్త సేకరణ, వేర్వేరుగా విభజన, తడి పొడి చెత్త నిర్వహణ, కంపోస్టు తయారీ,ప్లాస్టిక్ నిషేధం,గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగాతీర్చిదిద్దే విధానాలపై రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పిం చారు. శిక్షణ అనంతరం నిర్వహించిన ప్రజంటేషన్, క్విజ్, కేస్ స్టడీ పోటీల్లో డిప్యూటీ ఎంపీడీవో కె. రామారావు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వింజమూరు మండలంలో గతంలో చేపట్టిన పారిశుధ్య కా ర్యక్రమాలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, ప్రతి ఇంటికీ రెండు చెత్త బుట్టల పంపిణీ, డోర్‌టుడోర్ చెత్త సేకరణలో 100 సాధన వంటి అంశాలను ఆయన ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఘనవ్యర్థాల నిర్వహణ 2026ను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సభికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ అడిషనల్ కమిషనర్ కె.రామారావుకు ప్రథమ బహుమతి కింద ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు.అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ 2026 నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలను జీరో వేస్ట్ గ్రామాలుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అందుకు కె. రామారావు లాంటి అధికారుల అంకి తభావం ఎంతోఅవసరం అని కొనియాడారు. బహుమతి సాధించిన రామారావు మా ట్లాడుతూ ఈ విజయం నా ఒక్కడిదికాదు, వింజమూరు మండలసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పారి శుధ్య కార్మికుల సమష్టికృషి ఫలితం. వింజమూరును జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈవో, పలువురు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

వింజమూరు తహసీల్దార్‌గా జి. స్వర్ణ బాధ్యతల స్వీకరణ

వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త వింజమూరు నూతన తహసీల్దార్‌గా ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. స్వర్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు ఆమెకు పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ,మండలంలోని రెవెన్యూ సమస్యలను సిబ్బందితో కలిసి త్వరి తగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాను. ప్రజలకు పారదర్శకమైన సేవలుఅం దించడమే నా ప్రధానలక్ష్యం. ప్రభుత్వ ఆదేశాలను తుచతప్పకుండా అమలు చేస్తాం అని తెలిపారు. భూ సమస్యలు, ధ్రువపత్రాల జారీ వంటి అంశాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ఆమె ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో డిఏఓగా విధులు నిర్వర్తించారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన స్వర్ణకు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- డాక్టర్ పాబోలు సురేంద్ర కుమార్, మూత్రపిండ వ్యాధుల వైద్య నిపుణులు

నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త–వైద్యం : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ , సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం, డైకస్ రోడ్డు సెంటర్‌లోని వియాని హోమ్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పి. సురేంద్రకుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. యుద్దాల వలన వెలువడిన కొన్ని రసాయనాలకు, పరిశ్రమల వల్ల కూడా పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వలాభం కోసం చెట్లు కొట్టి వేయడం వల్ల భూమికి భారం పెరిగి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి అన్నారు. కాలుష్యం లేని పరిశ్రమల స్థాపించాలని, తప్పనిసరి పరిస్థితి అయితే పరిశ్రమలలో కాలుష్య నివారణ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. తొలగించిన చెట్ల స్థలంలో మళ్లీ మొక్కలు నాటాలని ఆయన సూచించారు. విద్యార్థులలో, యువతలో మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా ప్రారంభించాలన్నారు. చెట్లు నీడనియడమే కాకుండా పండ్లు, ఆయుర్వేదిక మందులు అందిస్తున్నాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. భూకంపాలు, తుఫాన్లను కూడా నిరోధించే శక్తి చెట్లకు ఉందన్నారు. సెటెనెల్ మేనేజర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని, 2026 యొక్క అధికారిక థీమ్ ప్రకృతి ప్రేరణతో వాతావరణం కోసం మన భవిష్యత్తుకై అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై ఈ థీమ్ ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. గాలి, నీరు, నింగి, నేల, నిప్పు అనే పంచ భూతాలవల్లే మానవ మనుగడ కొనసాగుతుందని, వీటిలో ఏ ఒక్కటి లోపించిన జనజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు భూమిపై అన్ని వనరులు సమపాళ్లలో ఉంటేనే మానవాళికి మేలు జరుగుతుందన్నారు. భూతాపం పెరగడంవల్ల పర్యావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. అనంతరం వియాని హోమ్ నందు జామ, పనస, నేరేడు, నిమ్మ, మునగ మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పి. సురేంద్ర కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ పబ్లిసిటీ ఆఫీసర్ హరికృష్ణ, జిల్లా పిఎంపి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ బాషా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు కే. సుబ్బారావు, వియాని హోమ్ మేనేజర్ జయ, పియంపి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

మారిన పాఠ్యపుస్తకాలపై గురువులకు మెళకువలు

వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం ఉత్సాహంగా కొనసాగింది. మండల విద్యాశాఖాధికారి ఎం. మధుసూదన్ రెడ్డి కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా మానిటరింగ్ అధికారి జి. సుధీర్ బాబు, రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ కె. శారదా కుమారి సందర్శించి పరిశీలించారు. మారిన పాఠ్యపుస్తకాల బోధనను విద్యార్థులకు సులభతరంగా, ఆసక్తికరంగా ఎలా అందించాలో రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులకు క్లుప్తంగా వివరించారు. 1, 2 తరగతుల విద్యార్థులకు ఆటలు, కృత్యాల ద్వారా అభ్యసనం చేయించే విధానాలను ప్రయోగాత్మకంగా చూపించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా బోధన మరింత సరళంగా మారుతుందని, పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలు ఎలా చేపట్టాలో, ఏ ఉపకరణాలతో బోధిస్తే పిల్లలు పాఠ్యాంశాల పట్ల ఆకరితులవుతారో ఆర్పీలు తెలిపారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూబడి పిలుస్తోంది కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతున్నాయి. గతంలో కంటే ఈ ఏడాది విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో 592 మార్కులతో అత్యద్భుత ప్రతిభ కనబరిచింది. ఉపాధ్యాయుల వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల ఆసక్తే ఇందుకు కారణం అని కొనియాడారు. ఈ విషయాలను గ్రామాల్లో తల్లిదండ్రులకు వివరించి, ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకమైన, నైపుణ్యంతో కూడిన విద్య అందుతుందనే నమ్మకం కలిగించాలని సూచించారు. ఎంఈఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మనబడి జ్ఞానబాట కార్యక్రమం ద్వారా మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నాం. వచ్చే వారం రోజుల్లో మరింత మంది పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఈ శిక్షణ జూన్ 4 నుంచి 9 వరకు గుణాత్మక అభ్యసన కార్యక్రమాలపై కొనసాగుతుందన్నారు. కాగా, గురువారం శిక్షణకు హాజరైన ఉపాధ్యాయుల్లో సగం మందికే అల్పాహారం అందడంతో ఆందోళన వ్యక్తమైన నేపథ్యంలో, ఆ విషయం పత్రికల్లో రావడంతో జిల్లా మానిటరింగ్ అధికారి, రాష్ట్ర పరిశీలకురాలు హుటాహుటిన పరిశీలనకు వచ్చారు. ఇకపై ఇలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రవికుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, వెంగయ్య, ప్రధానోపాధ్యాయులు వీర రాఘవులు, కేఆర్పీ సుబ్బారెడ్డి, డిఆర్పీలు మధుసూదన్ రెడ్డి, చలమయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- నారాయణ మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ పి. ఇందిర

నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త–వైద్యం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నారాయణ మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ పి. ఇందిర పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజ్‌లోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ వైద్య విద్యాసంస్థల డైరెక్టర్ పి. ఇందిర మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటమంటే మన ఆరోగ్యాన్ని కాపాడటమేనని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. పర్యావరణ సమతుల్యత కోసం చెట్ల పెంపకం అత్యంత అవసరమని, నేటి యువత పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా. పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఒక మొక్కను నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించగలము. వైద్య విద్యార్థులు ఆరోగ్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణలో కూడా ముందుండాలి అని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు నుంచి 11వ తేదీ వరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ కోఆర్డినేటర్ డా. రవీంద్రన్, వైస్ ప్రిన్సిపాల్ డా. విశ్వకుమార్, హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. హరీష్ రావు లపల్లి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎమ్.అరుణకాంత్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. డి.ఎమ్. కార్తీక్, హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి, ఎ.ఓ సందేష్, యుజీ, పీజీ విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వర్ణాంధ్ర భారతిలో టాలెంట్ టెస్ట్ నిర్వహణ

గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త గూడూరు రెండవ పట్టణంలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గూ దూరు వైజేపీ, టౌన్, వెస్ట్ క్లబ్ లు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థులకు ఈ నెల ఒకటి నుండి 5వ తేదీ వరకు టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐఐటి, నీట్ , ఒలంపియాడ్ కోర్సులతో పాటు ఉచిత విద్యను లయన్స్ క్లబ్ ద్వారా శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అందించడం జరుగుతుందని క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. వైజేపీ, టౌన్ క్లబ్బుల ప్రెసిడెంట్లు బి.సుధాకర్, యం.శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి పి.గోపీనాథ్ రెడ్డి, ట్రెజరర్ ప్రసాద్, సభ్యులు,రాజేంద్రప్రసాద్, ఇంతియాజ్, హరికృష్ణ, కావేరి పాల్గొన్నారు.

శిశువుల ఎదుగుదలపై అవగాహన కల్పించాలి

కావలి, జూన్ 5, ప్రభాతవార్త సమాజంలో శిశువుల ఎదుగుదలపై తల్లులకు అవగాహన కల్పించాలని ఆరోగ్యంగా జీవించడానికి కృషి చేయాలని పుల్లారెడ్డి నగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.శ్రీలక్ష్మీ కోరారు. శుక్రవారం పుల్లారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో వెంగళరావు నగర్ పాత ఊరు వూకుంటపురం పుల్లారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఏఎన్ఎంలు ఆశా వర్కర్లకు నవచేతన కర్యాక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు. వైద్యాధికారి శ్రలక్ష్మీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్త ఆశావర్కర్లు ఏఎన్ఎంలు తరచుగా శిశువుల నివాసానికి వెల్లి వాళ్ళ ఎదుగుదలకు ఆరోగ్య సలహాలు సూచనలు ఇచ్చి వారి సంపూర్ణ ఆరోగ్యంగా ఎదగడానికి నిరంతరం కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమానికి అతిధిగా కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ సలహా కమిటీ సభ్యులు ఎం.మాల కొండా రెడ్డి మాట్లాడుతూ శిశువుల ఆరోగ్యం ఎదుగుదలపై తరచుగా వైద్య సిబ్బంది గ్రామాలు కాని కలనీలు కాని సందర్శించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా జీవించడానికి వైద్య సలహాలు ఇచ్చి సమతుల్యామైన ఆహారం ఆలవాట్లను ప్రోత్సహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి లక్ష్మీ నరసయ్య, హెల్త్ సూపర్‌వైజర్ ఝాన్సి, మరియు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చెట్లను మనం కాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతాయి

కావలి, జూన్ 5, ప్రభాతవార్త చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని కాపాడుతాయని కావలి మున్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్‌కు మార్ తెలియజేశారు. కావలి పట్టణ జ్ఞాన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని కావలి మినీ స్టేడియం నందు మున్సిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి తనను భాగస్వామ్యం చేయడం సంతోషంగా వుందనితెలియచేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాడం ప్రతి ఒక్కరి సామాజిక భాద్యతని, పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటి సవాళ్ళను ఎదుర్కోవడానికి విస్తృతంగా మొక్కలు నాటడం ఏకైక మార్గమన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే వరకు భాద్యత తీసుకోవాలని తెలియచేశారు.కావలి పట్టణాన్ని పచ్చదనంగా పరిశుభ్రంగా వుంచేందుకు మునిసిపాలిటీ తరపున అనిన చర్యలు తీసుకుంటానని, దీనికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిధులుగా విచ్చేసిన కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. సుబ్బరావు, డాక్టర్ ఎస్. మనోహర్ బాబులు మాట్లాడారు. భావితరాల మనుగడ పర్యావరణ సమతుల్యం పైనే ఆదారపడి వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మొక్కలు ఆందజేసిన మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞాన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, కావలి పట్టణ పెన్షనర్ సంఘం అధ్యక్షులు పి. రవికుమార్, జ్ఞాన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఆకుల రమణయ్య, విశ్రాంత అధ్యాపకులు రామ్మూర్తి, జిల్లా జ్ఞాన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకీ రామ్, ఉపాధ్యక్షులు కందికట్ల నారాయణ, ఎస్.కె. ఖాధర్ భాషా, కల్లయ్య, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రూ.15వేలు సహాయం చేసిన బ్రాహ్మణ మహా సంఘం

కావలి, జూన్ 5, ప్రభాతవార్త కావలి బ్రాహ్మణ మహా సంఘం అధ్యక్షులు పి.వి.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పాత ఊరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు శుక్రవారం కోప్పోలు రామ్మోహనరావు సతీమణి మాలతి అనారోగ్యంతో నెల్లూరు నారాయణ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఆమెకు ఎడమ కాలు సగభాగం తీసివేయడం జరిగింది. వారి వైద్య సహాయం నిమిత్తం రూ. 15వేలు రూపాయిలను దాతల సహకరంతో అందించడం జరిగింది. జిల్లాలోనే కావలి బ్రాహ్మణ మహా సంఘం ఎంతో మందికి చేయూత నివ్వడం జరిగిందని కావలి బ్రహ్మణ మహా సంఘం వారికి రామ్మోహన రావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోషియోట్ ప్రసిండెంట్ నందనవనం మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి ఏ.వి రమణమూర్తి, ట్రజరర్ ఆర్.వి. కళాధర్ రావు, ప్రాంతీయ కార్యదర్శి తెలికపల్లి రమేష్, ఈసి సభ్యులు గురు కృష్ణలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రంపచ పర్యావరణ దినోత్సవం

కావలి, జూన్ 5, ప్రభాతవార్త ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని బిజెపి కావలి ఒకటో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణం నందు శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ విపత్తుల నుండి భూమిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది పిలుపునిచ్చిన ఏక్ పేడ్ మా కే నామ్(అమ్మ పేరుతో ఒక మొక్క) అనే అద్భుతమైన సంల్ప స్ఫూర్తితో ప్రతి ఒక్కరు తమ తల్లిపై ఉన్న ప్రేమకు గుర్తుగా భావితరాల భవిష్యత్తు కోసం కనీసం ఒక మొక్కనైనా నాటి దానిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా అవి వృక్షాలుగా మారేంతవరకు నీరు పోసి వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే మనం ఇచ్చే నిజమైన ఆస్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందరం, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకోండ మల్యాద్రీ, కిశాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సన్నగంటి శీనయ్య, జిల్లా కోశాధికారి సీవిసి సత్యం, జీఎస్టీ మండలి సభ్యులు అమరా వెంకటసుబ్బారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్న కుమార్, సీనియర్ నాయకులు వల్లెపు తిరుపతయ్య నాయుడు, వాయుగండ్ల వెంకట సుధీర్, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరు వెంకట రెడ్డి, మేదరమెట్ల మణి దీప్, శ్రీనిక్ కుమార్, దేవాండ్ల రాకేష్, భార్గవ్ తదితరులున్నారు.

ఘనంగా తిరువీది జన్మదిన వేడుకలు

కావలి, జూన్ 5, ప్రభాతవార్త ఆర్య వైశ్య నేత, టిడిపి సీనియర్ నాయకులు తిరువీది ప్రసాద్ జన్మదిన వేడుకలు కావలి పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారీ బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి దుశ్శాలువాలతో పూలమాలలతో తిరివీధిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికోండ కిశోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబా రావు, మాజీ పట్టణ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, టిడిపి నాయకులు జెనిగర్ల మహేంద్ర యాదవ్, దావులూరి దేవ కుమార్,వల్లేరు వెంకట కిరణ్ కుమార్, చవల రామకృష్ణ,బలస ప్రసాద్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలి ఆర్టీసి బస్టాండ్‌లో పారిశుధ్య కార్యక్రమం ప్రారంభం

కావలి, జూన్ 5, ప్రభాతవార్త కావలి ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమంను డిపో మేనేజర్ డి.ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆర్టీసి బస్టాండ్ లోని చెత్తను జెసిబి ద్వారా సుమారు 5 టిప్పర్ల చెత్తను తోలగించి డంఫింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు.స్థానిక చుట్టపక్కల కాలనీ వాసులు, రోడ్డు మార్జిన్ పండ్ల దుకాణాల వ్యాపారులు తమ చెత్తను బస్టాండ్‌లో వేస్తూ డంపింగ్ యార్డ్‌గా మార్చరని తెలిపారు. ఇకపై ఇతరులు బస్టాండ్‌లో చెత్తను వేస్తే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.అదే విదంగా సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు బస్టాండ్ లో గార్డెన్, సిమెంట్ బెంచిల ఏర్పాటు చేసి ఆహ్లాద వాతావరణం కల్పిస్తామని తెలిపారు. కావలి డిపో పరిశీలనకు వచ్చిన నెల్లూరు ఆర్టీసి జోనల్ ఎగ్జుక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(ఆపరేషన్స్ అండ్ కమర్షియల్) రవికాంత్, డిప్యూటీ ఈఈ(సివిల్) ఫయాజ్ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఉదయగిరి, కందుకూరు, అల్లూరు బస్సులు ఆగు ఫ్లాట్ ఫారమ్‌లపై షెల్టర్‌లు, పురుషుల మరుగుదోడ్ల పున:నిర్మాణం, డ్రైనెజి కాలువల రిపేర్లకు సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యం. కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ బి. మల్లిఖార్జున, బస్టాండ్ సూపర్‌వైజర్‌లు సిహెచ్ మాలకొండయ్య, డి. రవి ప్రకాష్, స్థానిక వార్డు టిడిపి ఇన్‌చార్జ్ దావులూరి దేవకుమార్ తదతరులు పాల్గొన్నారు.

కళలద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందాం

డాక్టర్ చీదరాల చెన్నయ్య

బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త నింగి,నీరు, నిప్పు,గాలి, నేల ఈ పంచభూతాలను కాపాడుకోవడంలోనే ప్రపంచ పర్యావరణ సమతుల్యత దాగి ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో శుక్రవారం కళాజాతలో భాగంగా కళాకారులు నిర్వహించిన కార్యక్రమంలో కళాకారుడు, సమాజ సేవకుడు డాక్టర్ చీదరాల చెన్నయ్య పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరు తమ వంతు భాద్యతగా స్వీకరించాలని,తమకు తోచిన విధంగా వీలైనన్ని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపడుతు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తు గుడ్డ సంచులు వాడుతు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నగర కళాకారులు,నగర ప్రజులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్‌పై శిక్షణ

చేజర్ల, జూన్ 5, ప్రభాతవార్త చిన్నారుల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులను సమర్థవంతంగా అంచనా వేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ బి.హేనా సుజన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం చేజర్ల జడ్పీ హైస్కూల్లో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నవచేతన కార్యక్రమం ద్వారా 0 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లల్లో ఎదుగుదల సమస్యలు, పోషకాహార లోపాలు, మానసిక రుగ్మతలు తదితర ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన సేవలు అందించేందుకు ఈ స్క్రీనింగ్ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. చిన్నారుల్లో వైకల్యాలను ముందస్తుగా గుర్తించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు. చిత్తలూరు వైద్యాధికారి డాక్టర్ నవీన్ మాట్లాడుతూ పిల్లలు జన్మించినప్పటి నుంచే కనిపించే వైకల్యాలను అంగన్‌వాడీ కార్యకర్తలు ఎలా గుర్తించాలనే విషయంపై అవగాహన కల్పించారు. స్క్రీనింగ్‌లో గుర్తించిన పిల్లలను వైద్యుల వద్దకు రిఫర్ చేసి, అవసరమైన చికిత్సలు, సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీడీపీవో పి.సునీలత తొలి వెయ్యి రోజుల శిశు సంరక్షణ ప్రాముఖ్యతను వివరించగా, సూపర్‌వైజర్ ఎం.పద్మ పిల్లల్లో అభివృద్ధి చెందాల్సిన స్థూలచలనం, సూక్ష్మ చలనం, భాషా వికాసం, మేథో వికాసం, సామాజిక భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల అంగన్‌వాడీ కార్యకర్త వేణు మాధవి, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన

చేజర్ల, జూన్ 5, ప్రభాతవార్త చేజర్ల మం డలంలోని ఎస్సీ కాలనీలో బేటీ బచావో బేటీ పడావో వార్షిక క్యాలెండర్‌లో భాగంగా హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ ఆ ధ్వర్యంలో మహిళా సాధికారత, మహి ళ‌ల కు సంబంధించిన చట్టాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఐసీడీ ఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేనసుజనా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్ర మంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ప్రతినిధు లు మహిళలకు ప్రీ– మారిటల్ కౌన్సెలింగ్, పనిప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, మహిళల హక్కులు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర సహాయ సేవల హెల్ప్‌లైన్ నంబర్లు 181, 112, 1098 వినియోగం,సఖీ వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి బి.హేన సుజనా, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మి నిస్ట్రేటర్ ఎస్‌కే షహనాజ్, కేస్ వర్కర్ పి.శారద పాల్గొని మహిళలకు మార్గనిర్దేశం చేశారు. అలాగే ఆత్మకూరు సీడీపీవో సునీలత, చేజర్ల మండలం సూపర్‌వైజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎస్సీ కాలనీ, డ్వాక్రా సంఘాలకు చెందిన సుమారు 50 మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, మహిళల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సేవల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వేణు మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

చేజర్ల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రపంచం పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేజర్ల మండలం ఆదురపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం ప్రజా ప్రతినిధులు అధికారులు శుక్రవారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రావి పెం చలరెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూరు డివిజన్ ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ శంకర్‌నారాయణ, ఏపీవోవెంకటేశ్వర్లు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉలవపాళ్ల దళితుల స్మశాన భూమిపై సర్వే

దగదర్తి, జూన్ 5, ప్రభాతవార్త ఉలవపాళ్ల గ్రామంలో దళితుల స్మశాన భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఘటనపై రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. దళితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వేలో వివాదస్పద భూమి హద్దులను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ గ్రామంలోని కొందరు వ్యక్తులు ఆర్థిక స్వలాభం కోసం తమ స్మశాన భూమిని కబ్జాదారులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాము ఏకమై ఈ ప్రయత్నాలను అడ్డుకోవడంతో వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. రెవెన్యూ అధికారుల సహకారంతో కొందరు వ్యక్తులు స్మశాన భూములను సైతం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల స్మశాన భూమిని ఆక్రమించిన సహకరిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వివాదస్పద భూమిపై నిర్వహించిన సర్వే వివరాలను తహసీల్దార్‌కు నివేదిక రూపంలో సమర్పించనున్నట్లు సర్వే అధికారులు తెలిపారు. దీంతో ఉలవపాళ్లలో దళితుల స్మశాన భూమి వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

మర్రి చెట్లు వేళ్ళతో ఉదయగిరి ట్యాంకు బండ్‌కు ముప్పు

ఉదయగిరి, జూన్ 5, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరికి ముఖ ద్వారంగా నిలిచే ట్యాంకు బండ్‌కు మర్రి రావి అతిచెట్ల వేళ్ళ కారణంగా ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆనకట్టకు ఆనుకొని పలు చోట్ల పెరిగిన చెట్ల వేళ్ళు ట్యాంక్‌బండ్ నిర్మాణాన్ని దెబ్బతీసే పరిస్థితి నెలకొన్నట్లు చెబుతు న్నారు. భవిష్యత్తులో నష్టం జరగకుండా సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి చెట్లను తొలగించి ట్యాంకు బండ్లను బలోపేతం చేయాలని ఉదయగిరి పట్టణ వాసులు కోరుతున్నారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ప్రవేశాలకు అవకాశం

ఉదయగిరి, జూన్ 5, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ప్రవేశాలకు అవకాశం ఉందని ఉదయగిరి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కే.రమణారెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పరిధిలోని ఎనిమిది వసతి గృహాలలో ప్రస్తుతం 416 సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు ప్రవేశాలు పొందవచ్చు అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ప్రచారం నిర్వహించి విద్యార్థులను 100శాతం వసతి గృహాలలో చేర్పించాలని సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కారు బోల్తా - ఆరుమందికి గాయాలు

ఆత్మకూరు ,జూన్5,ప్రభాతవార్త: ఆత్మకూరుకు సమీపంలోని నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారిపై శుక్రవారం కారు టైరుపంచర్ కావడంతో బోల్తాపడింది. కారులో ఉన్న ఆరుమందికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే ఆత్మకూరు సిఐ గంగాధర్ తమ సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గురైన వాహనంలో ప్రయాణిస్తున్నవారు మండలకేంద్రమైన మర్రిపాడుకు చెందిన వారని, మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా పక్కపక్కగా నివాసాలకు చెందిన వీరు ఆత్మకూరులోని రామకృష్ణ థియేటర్‌లో రామ్‌చరణ్ నటించిన పెద్ది సినిమా చూసేందుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు నడుపుతున్న కిరణ్‌కుమార్, అతని భార్యయామని, వీరికుమారుడు దిలీప్,కల్పన, కల్పన పిల్లలు దీక్షిత్, చరణ్‌లు గాయపడ్డారు.

ప్రయాణికుడి నిర్లక్ష్యం..

గాయపడ్డ రైలింజన్ పైలెట్ కు తీవ్ర గాయాలు. తృటిలో తప్పిన ప్రమాదం.....

బిట్రగుంట జూన్ 5 ప్రభాతవార్త ఓ ప్రయాణికుడి నిర్లక్ష్యంతో రైల్వే పైలట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ఒంగోలు సింగరాయకొండ మార్గాల మధ్య బుధవారం రాత్రి చోటుచేసుకుంది.విజయవాడ నుంచి చెన్నై వైపు వెళ్తున్న జీ.టి ఎక్స్‌ప్రెస్ రైలు సింగరాయకొండ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న రైలు భోగి నుంచి ఓ కవర్ జిటి ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజన్లోకి దూసుకు వచ్చింది. ఆ సమయంలో అద్దం సమీపంలో ఉన్న పైలెట్ పై పడింది. అందులో మద్యం సీసాలు ఉండడంతో పైలెట్ కి తీవ్ర గాయాలయ్యాయి. కో పైలెట్లు వెంటనే సింగరాయకొండ రైల్వే స్టేషన్ లో ప్రథమ చికిత్స అందించారు. గుర్తు తెలియని ఓ ప్రయాణికుడు మద్యం సేవించి ఆహారాన్ని తిన్న తర్వాత వాటి వ్యర్థాలను మద్యం సీసాలను బయటికి విసిరిన క్రమంలో ఈ సంఘటన జరిగినట్లుగా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఇసుకపాలెం వెళ్లనివ్వలేదని మనస్తాపం.. యువతి ఆత్మహత్య

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త : మేనమామ ఇంటికి వెళ్లేందుకు కుటుంబ సభ్యులు అనుమతిం చకపోవడంతో మనస్తాపానికి గురైన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విడవలూరు మండలం గాదెలదిన్నె గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు గ్రామానికి చెందిన రాచగిరి సుబ్బరత్న (29) సర్వేపల్లి మండలం ఇసుకపాలెంలోని తన మేనమామ ఇంటికి వెళ్లాలని కోరగా, భర్త శివయ్యతో పాటు కుటుంబ సభ్యులు అందుకు అనుమతించలేదు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించింది. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌లో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తల్లి ఇండ్ల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు విడవలూరు పోలీసులు తెలిపారు.

ప్రజల వద్దకే విద్యుత్ సేవలు

- కరెంటోళ్ల జనబాటలో ఎస్ఈ రాఘవేంద్రం పర్యటన

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త : విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం శుక్రవారం విడవలూరు సెక్షన్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా హరిజనవాడలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, విద్యుత్ సరఫరాపై వారి అభిప్రాయాలను సేకరించారు.వినియోగదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందు తున్న సేవలపై ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. అనంతరం పట్టణంలోని అంకమ్మగుడి సెంటర్, మహాలక్ష్మీ గుడి సెంటర్ ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా, సేవల నాణ్యతపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతోందని, ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అసిస్టెంట్ ఇంజనీర్ విజయకుమారి పనితీరు అభినందనీయమని ఎస్ఈ రాఘవేంద్రం పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉచిత సోలార్ విద్యుత్ పథకం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చౌదరి, డిప్యూటీ ఇంజనీర్ మధుసూదన్రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ విజయకుమారి, జూనియర్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

ఊటుకూరులో తొలి విడత గ్రామసభ

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త : మండలంలోని ఊటుకూరు గ్రామ తుఫాన్ షెల్టర్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక సచివాలయంలో వన్ మంత్–వన్ విలేజ్–ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా తొలి విడత గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ కె. చంద్రశేఖర్ గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామసభల నిర్వహణ ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెవెన్యూ, భూ రికార్డులు, మ్యూటేషన్, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు గ్రామసభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుల్ సలాం, వీఆర్వో లు చంద్రశేఖర్, మస్తాన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

వడ్డిపాలెం గ్రామంలో విపిఆర్ నేత్ర వాహనం సేవలు ప్రారంభం

కొడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త: మండలం పాత వంగల్లు పంచాయతీ పరిధిలోని వడ్డిపాలెం గ్రామంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంయుక్తంగా ప్రారంభించిన విపిఆర్ నేత్ర వాహనం శుక్రవారం తన సేవలను కొనసాగించింది. స్థానిక నాయకుడు వడ్లమూడి నరేంద్రబాబు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. అధునాతన వైద్య పరికరాలతో వైద్య నిపుణులు గ్రామస్తుల కంటి ఆరోగ్యాన్ని పరిశీలించి, అవసరమైన వారికి తక్షణమే కంటి అద్దాలు అందజేయడంతో పాటు వైద్య సలహాలు అందించారు. సాధారణంగా అధిక ఖర్చుతో కూడుకున్న కంటి పరీక్షలు గ్రామానికే రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎంపీ, ఎమ్మెల్యేలు చేపడుతున్న ఈ విపిఆర్ నేత్ర వాహనం సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వల్లెపు కుమారి, వెంకటరావు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

రాపూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని నెల్లూరు డిసిహెచ్ డాక్టర్ ఎ. పరిమళ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఆమె శుక్రవారం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం(సిహెచ్‌సి)ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ఆవరణలో సిహెచ్‌సి సూపరిడెంట్ డాక్టర్ ఆర్షియాతో కలసి మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ ఆర్షియా సమర్థవంతమైన పరిపాలనలో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఆసుపత్రిలో రోగులకు విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ హరిష్, డాక్టర్ దేదీప్య, డాక్టర్ మమత, స్టాఫ్ నర్స్‌లు అరుణ మరియు చెన్నమ్మలకు మెమొంటులు అందజేసి వారిని అభినందించారు. భవిష్యత్తులో కూడా రోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలను అందించాలనికోరారు.ఈ ఆసుపత్రిని జిల్లాలోనే ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు.పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

ప్రైవేట్‌కు దీటుగా అంగన్‌వాడీలు

కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త : చిన్నరులకు విద్యాబుద్ధులు అందిసున్న అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైవేట్‌కు దీటుగా పనిచేస్తున్నాయని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల తెలిపారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిదిలోని సత్రంవీధిలో శుక్రవారం అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా తల్లు లకు కేంద్రాలపై అవగాహన కల్పించారు.మా ట్లాడుతూ తమకేంద్రంలో విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు బలవర్థకమైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామన్నారు. ఇటువంటి మంచి వసతులుఉన్నకేంద్రాలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు ఉన్నారు.

టీబీపై అవగాహన పెంచుకోవాలి

కోవూరు జూన్5 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ గిరిజన కాలనీలో శుక్రవారం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ టీబీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో టీబీపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు దిలీప్, సత్యనారాయణలు మాట్లాడుతూ టీబీ ముక్త భారత్ టీబీ రహిత సమాజం వంద రోజుల ప్రోగ్రామ్‌లో భాగంగా 14 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా చెస్ట్ ఎక్స్‌రే తీసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఈ వ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వోలు స్వాతి, ప్రియాంక, సంతోషి, హెల్త్ అసిస్టెంట్లు ఉమా, భూదేవమ్మ, రాజశేఖర్, ఆశా కార్యకర్తలు భారతి, శోభ, పద్మ, తదితరులు ఉన్నారు.

ఆటపాటలతో కూడిన విద్య అవసరం

(కోవూరు, జూన్5 ప్రభాతవార్త : కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జ్ఞాన ప్రకాశ్ శిక్షణ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ప్రాథమిక విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన శిక్షణలో ఎంఈవో–2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే విద్యార్థులకు చదువుపై దృష్టి పెట్టేలా ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృత్యంతర బోధనపై దృష్టి పెటాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు పిల్లల్లో చదువు పట్ల ఉన్న భయం పోగొట్టి చదవడం, రాయడంపై సులభపద్దతిలో నేర్పేందుకు ఉపాధ్యాయులు ఈ శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు శ్రీనివాసులు, వేణుగోపాల్,వాసుబాబులు ఉపాధ్యాయులకు ఆటపాటలతో కూడిన విద్యపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

వేరుశనగ సాగులో తగ్గిన పెట్టుబడి ఖర్చులు

- ఆదర్శ రైతుల ప్రదర్శన పొలాల పరిశీలన

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త: వేరుశనగ సాగులో ఆధునిక సస్యరక్షణ పద్ధతులను అనుసరించడం ద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ రైతులవేరుశనగ ప్రదర్శన పొలాలను శుక్రవారం బెంగళూరుకు చెందిన గిఫ్ట్ సంస్థ ప్రతినిధులు సాయి కీర్తి, సంతోష్ పవన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కోవూరు వ్యవసాయ సహాయ సంచాలకురాలు జి. అనిత మాట్లాడుతూ ఆదర్శ రైతులు సిద్ధి కాంతారావు, కొమర వెంకయ్య తమ పొలాల్లో అమలు చేస్తున్న సాగు, సస్యరక్షణ విధానాలను వివరించారు. అనంతరం రైతులతో మాట్లాడి ఈ విధానం వల్ల కలిగిన ప్రయోజనాలపై అభిప్రాయాలు సేకరించారు.

పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు, సౌర ఉచ్చు పరికరాలను వినియోగించడం ద్వారా ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు ఖర్చు ఆదా అవుతోందని రైతులు తెలిపారు. అలాగే ప్రదర్శన పొలాల్లో ఏర్పాటు చేసిన బుట్టల్లో పురుగుల ఉధృతిని పరిశీలించారు. వ్యవసాయ అధికారి రామ్మోహన్ జీవ ఎరువుల ప్రాధాన్యాన్ని వివరించి, వాటి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, గ్రామ వ్యవసాయ సహాయక సిబ్బంది పాల్గొన్నారు

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే మెరుగైన విద్య

(కోవూరు, జూన్5 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీవో టి. శారద అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లిదం డ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న 320 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయన్నారు. చిన్నారుల సంపూర్ణ అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలే సరైనవని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కేవలం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఆటపాటలతో కూడిన విద్యతో పాటు వయస్సుకు తగ్గిన అనుకూలమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి తమ కేంద్రాల్లోని టీచర్లు, ఆయాలు ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. ఇటువంటి మంచి అవకాశాలు ఉన్న కేంద్రాలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుమిత్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయండి

సీతారామపురం, జూన్ 5, ప్రభాతవార్త : ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల ఆర్ఓ వెంకటరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన సీతారామపురంలో బిఎల్ఓ సూపర్ వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఓటర్‌ను సంబందిత పోలింగ్‌కేంద్రానికి సక్రమంగా మ్యాపింగ్ చేసే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.ఓటర్ల వివ రాలలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు చిరునామా మార్పులు, తొలగింపులు వంటి అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ఓటర్ల జాబితా మ్యాపింగ్ కీలకమని అధికారులు పేర్కున్నారు.ఈ సందర్భంగా సంబందిత సిబ్బందితో సమావేశం నిర్వహించి మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

సూపర్ సిక్స్ కాదు..

- సూపర్ మోసం రెండేళ్ల కూటమి పాలనపై వైసీపీ నిరసన

వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల పూర్తయిన సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ మోసాలుగామిగి లిపో యాయని ఆరోపిస్తూ వింజమూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఉద యగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్ రెడ్డి ఆదేశాల మేరకు వింజమూరు మండల వైసీపీ అధ్యక్షుడు రేవునూరి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద ఈ నిరసన జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెన్నుపోటు ప్రభుత్వం డౌన్ డౌన్ హామీలు ఏవీ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేర్లతో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మహిళలకు ఆడబిడ్డ నిధి పేరుతో ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి మోసం చేశారని, 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు పెన్షన్ ఇస్తామన్న హామీ ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. అదేవిధంగా ప్రతి ఏటా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగం రాని వారికి నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని కూడా విస్మరించారనిఆరోపించారు. కొత్తపెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పి వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులను నిరాశపరిచారని తెలిపారు. ఇచ్చిన హామీలు గాలికెగిరిపోయాయి, ప్రజల బతుకులు మాత్రం రోడ్డున పడ్డాయి. కూటమి పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్ప సంక్షేమం, అభివృద్ధి శూన్యం అని నేతలు మండిపడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, వాహన మిత్ర వంటి సంక్షేమ కార్యక్రమాలను నీరుగార్చి, ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలను దూరం చేశారని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమల్లో కోతలు, పెరిగిన నిత్యావసర ధరలు, నిరుద్యోగం, రైతు సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రజా తీర్పుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్తామని, హామీలు అమలు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గణపం రమేష్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ తాటి చెట్లకాలేశా, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు సూరం వినోద్ రెడ్డి, యువనేత బయ్యపు రెడ్డి విజయ్ కృష్ణారెడ్డి, మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, జిల్లా పబ్లిసిటీ విభాగ అధ్యక్షుడు అంకినపల్లి నరసింహారెడ్డి, నాయకులు బండి కృష్ణారెడ్డి సిద్ధం రెడ్డి రాజారెడ్డి చెరుకూరి మస్తాన్ వంగాల శ్రీనివాసరెడ్డి నరసింహారెడ్డి యానాదయ్య,మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, మహిళా విభాగం నాయకులు, యువజన విభాగం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు కూటమి మోసాలకు నిరసనగా వైసీపీ ప్రజాపోరాటం : ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

కోట, జూన్ 5 ప్రభాతవార్త రాష్ట్రంలో చంద్రబాబు రెండేళ్ల పాలనపై వైసీపీ సమరభేరి మోగించిందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. శుక్రవారం కోట క్రాస్‌రోడ్డులో మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో ఈ నెల 12వతేదీ వరకు మహా ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. దగాకోరు సర్కారుకు వ్యతిరేకంగా కదంతొక్కుతా మన్నారు. పిల్లనిచ్చిన మామ నందమూరి తారక రామారావు నుంచి నేడు రాష్ట్ర ప్రజల వరకు అందరూ బాబు బాధితులే నని,ఈ దుష్టపాలన రాష్ట్రానికి హానికరమన్నారు. చంద్రబాబు రెండేళ్ల పాలనలో ప్రజలను వెన్నుపోటు పొడవడం మినహా చేసిందేమీ లేదన్నారు. సూపర్‌సిక్స్ హామీల్లోని ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతిని గాలికి వదిలేశారన్నారు. వలంటీర్లకు రూ.10 వేలు వేతనం ఇస్తామని దగా చేశారని విమర్శించారు. దగాకోరు బాబు నుంచి ప్రజలను కాపాడేందుకు అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. నారాసురుడిని గద్దె దించే వరకు విశ్రమించేది లేదని ప్రతిజ్ఞ చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఈ ఆందోళన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ నియంత పాలన సాగిస్తోందని విమర్శించారు. హామీలను గాలికొదిలేసి కేవలం మాజీ సీఎం జగన్‌పై వ్యక్తిగత కక్ష సాధింపు ధ్యేయంగా చంద్రబాబు కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ ఇస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అదనంగా మరిన్ని పథకాలిస్తామని నమ్మబలికిన చంద్రబాబు నేడు అసలు పథకాలకే ఎసరు పెట్టారని దుయ్యబట్టారు. ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ, మెగా డీఎస్సీ అక్రమాలు, భూముల దోపిడీ, ఉద్యోగులపై వేధింపులు, మహిళలపై అఘాయిత్యాలతో వ్యవస్థలన్నింటినీ గాడితప్పించారని ఆగ్రహించారు. విద్య, వైద్య రంగాలు ధ్వంసమయ్యాయని, ఉద్యోగులపై వేధింపులు నిత్యకృత్యమయ్యాయని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటుకు రెండేళ్లు పేరిట చేపట్టిన నిరసన కార్యక్రమాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని చెప్పారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టో పత్రాలను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం ప్రతినిధి నరమాల వెంకటరమణయ్య, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డి, పాముల సురేంద్ర, నాగూర్‌రెడ్డి, రాజారెడ్డి, పుట్టా నారాయణ, మహిళా నాయకురాలు సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

ముత్తుకూరు, జూన్ 5, ప్రభాతవార్త అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) పర్యావరణ నిర్వహణ పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ,పచ్చదనం ఆరోగ్యవిషయాలపై తన శ్రామికశక్తిలో అవగాహన పెంచే ప్రయత్నం నిరంతరం చేస్తుందని ఎకెపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఇఒ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణ సుస్థిరత మరియు వాతావరణ చర్యలపై తమ నిబద్ధతను పునరుద్ఘాటించాలని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓడరేవు ప్రాంగణంలో సామూహిక మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి తోడు, ప్లాస్టిక్ బ్యాగ్కు నో చెప్పండి అనే ప్రచారం కింద పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడానికి ఉద్యోగులు, కార్మికులతో పాటు వాటాదారులందరికీ జనపనార సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది ఉద్యోగులు, కార్మికులు వాటాదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు మొక్కలు పెంపకం కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, వాతావరణ మార్పుల ఉపశమనానికి సహకరిస్తామని, స్థిరమైన భవిష్యత్తు పట్ల సమిష్టి బాధ్యతను ప్రదర్శిస్తామని ప్రమాణం చేశారు.

ప్రభుత్వ భూమిలో భారీ నిర్మాణం

- హెచ్చరికలను లెక్కచేయని యజమాని అధికారుల చర్యలు శూన్యం



వింజమూరు, జూన్ 5, ప్రభాతవార్త వింజమూరు, ఉదయగిరి, కావలి బైపాస్ రోడ్డులో పడమర వైపు ప్రభుత్వ భూమిలో అక్రమంగా భారీ భవన నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు 20 నుంచి 30 అంకణాల విస్తీర్ణంలో 20 పిల్లర్లతో నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల్లో కట్టడాలు కడితే చర్యలు తప్పవని హెచ్చరించడంతో పనులు నిలిపివేసినా, గడిచిన రెండు మూడు రోజులుగా మళ్లీ నిర్మాణ పనులు మొదలయ్యాయి. శుక్రవారం రెవెన్యూ అధికారులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం చేపడుతున్న వ్యక్తిని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ రూప ప్రశ్నించగా తన వద్ద సీజేఎఫ్ పట్టా ఉందని, సర్వే నంబర్ 847/1లో 0.19 సెంట్లు, 847/2లో 1.15 ఎకరాల స్థలం ఉందని తెలిపారు. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 847/1, 847/2 భూములు ప్రభుత్వ భూమిగా, వివాదాస్పద భూమిగా నమోదై ఉన్నాయని, కనుక ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా భారీ భవనాలు నిర్మించకూడదని తేల్చిచెప్పారు. గతంలో ప్రభుత్వం సిజేఎఫ్ భూములు పేదలకు వ్యవసాయం చేసుకునేందుకే కేటాయించిందని, వాటిలో వాణిజ్య భవనాలు, భారీ కట్టడాలు నిర్మించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు వివరించారు. అధికారులు వచ్చి పనులు నిలిపివేయాలని సూచించగానే ఆపేయడం, వారు వెళ్లగానే మళ్లీ పనులు మొద లుపెట్టడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల హెచ్చరికలను యజమాని లెక్కచేయడంలేదని,శాశ్వతంగా పనులు నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలుడిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నందలగుంట గిరిజన కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- సీజ్ చేసిన 21 మోటార్ సైకిళ్లు, 1 ఆటో

(కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త : కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంట గిరిజన కాలనీలో శుక్రవారం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా పోలీసులు నందలగుంట గిరిజన కాలనీలోని ప్రతి ఇంటిని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పై ముత్యాలరావు,మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే దిశగా ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కేవలం ప్రజల భద్రత కోసమే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, అక్రమ ఆన్‌లైన్ కార్యక్రమాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదన్నారు. అదేవిధంగా ఈ కాలనీల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా ఈ వేసవి సమయంలో మైనర్లు అయిన తమ బిడ్డలకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం వలన అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి పత్రాలు లేని 21 మోటార్ సైకిళ్లను, 1 ఆటోలను సీజ్ చేశారు. వీటికి సరైన పత్రాలు ఉంటేనే సంబంధిత యాజమానులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పై శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుళ్లు, సర్కిల్ పరిధిలోని పోలీసులు ఉన్నారు.

శ్రీసిద్దివిఘ్నేశ్వరస్వామి వారి ఆలయానికి వాటర్ కూలర్ బహుకరించిన లహరి జ్యూయలరీ

బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డులోని శ్రీసిద్దివిఘ్నే శ్వర స్వామి ఆలయానికి లహరి జ్యూయలరీ అధినేత బిపిజి శ్యామ్ (దేవస్దానం సెక్రటరీ) తన తండ్రి దివంగత బిపిజి ప్రసాద్ జ్ఞాపకార్దం 60వేల రూపాయాలు విలువ చేసే ప్యూరిఫైర్ విత్ ఫ్రిజర్ కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గాదంశెట్టి చంగలరావు దేవస్దానం కమీటి తరపున దాతలకు ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలియజేశారు.

ప్రతిభకు ప్రోత్సహం- విద్యార్థులకు బహుమతి ప్రధానం

బుచ్చి జూన్ 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ లో ప్రతిభకు ప్రోత్సహం- విద్యార్దుల ప్రతిభకు పురస్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యాసామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఎంఇఒ వెంకటరత్నం ముఖ్య అతిథిగా పాల్గోన్నారు.గత సంవత్సరంలో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దులకు కావలసిన విద్యాసామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి మాట్లాడుతు 36 సంవత్సరాలుగా శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ బుచ్చిరెడ్డిపాళెంలో ఎంతో మంది విద్యార్దులను తీర్చిదిద్దారని,ఉన్నతశిఖరాలు అదిరోహించేలా చేశారని ప్రశంసించారు. తల్లిదండ్రులు ఇలాంటి పాఠశాలను ప్రోత్సహించాలని కోరారు. ముఖ్య అతిథులుగా పాల్గోన్న వారు శ్రీగోపాలకృష్ణయ్య పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో అపస్మా జిల్లా ట్రెజరర్ కృష్ణారావు మాట్లాడుతు కరస్పాండెంట్ శ్రీదర్ తనపాఠశాలతోపాటుగా జిల్లాలోని ప్రవేటు పాఠశాలల సమస్యల కోసం పాటుపడు తున్నరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీదర్ మాట్లాడుతు విద్యార్దులకు విద్యార్దులకు 47.600 రూపాయాలు విలువ చేసే విద్యాసామాగ్రిని అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ రవికుమార్, గండికోట సుధీర్,గంజం పెంచలప్రసాద్, పాఠశాల ప్రిన్సిఫల్ సురేఖ, తల్లిదండ్రులు విద్యార్దులు పాల్గోన్నారు.మెరిట్ విద్యార్దులతోపాటు పదిమంది పేద విద్యార్దులకు కూడా పుస్తకాలు మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద్బంగా మొక్కలను అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించాలి

కోవూరు, జూన్5 ప్రభాతవార్త : జిల్లాలో ఎస్సీ ఎస్టీ సోలార్ ఉచిత విద్యుత్ పథకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రాఘవేంద్రం అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని తూర్పు అరుంధతివాడలో జరుగుతున్నసోలార్ పనులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోలార్ విద్యుత్ వినియోగంపై అడుగులు వేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ సోలార్ గోదామును పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సోలార్ వ్యవస్థ అమర్చిన తర్వాత తమకు విద్యుత్ ఖర్చులు తగ్గుతున్నాయని వినియోగదారులు ఈ సందర్భంగా ఎస్ఈ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి, డిప్యూటీ ఈఈ మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీరు గిరి, విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

9న విక్రమ సింహపురి స్నాతకోత్సవ వేడుకలు

హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

వెంకటాచలం, జూన్ 5 ప్రభాత వార్త : ఈ నెల 9వ తేదీన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 10, 11,12 స్నాతకోత్సవ వేడుకలు జరుగుతాయని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు వెల్లడించాడు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.6,017 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, డిగ్రీ కోర్సులకు 4921 మంది, పీజీ కోర్సులకు1075, దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 9న నెల్లూరులోని ఈ పిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించే స్నాచకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పట్టాలు అందుకోనున్నారు. గోల్డ్ మెడల్ 45, పీహెచ్ డి పట్టాలు 21 21 మందికి అందజేయనున్నారు. ముగ్గుర ప్రముఖులకు డాక్టరేట్ ప్రధానం ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు , ప్రొఫెసర్ గో వర్ధన్ దాస్ గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ ప్రధానం చేయనున్నారు. డిగ్రీ పట్టాలు పొందే విద్యార్థులకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు ఆర్టీసీ బస్టాండు ఆత్మకూరు బస్టాండు అన్నమయ్య సర్కిల్ నుంచి బస్సులు బయలుదేరినట్లు వెల్లడించారు పాసుల పొందిన వారు మాత్రమే బస్సుల్లో అనుమతి కలదని తెలిపారు. ఇచ్చిన సమయానికి అక్కడికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ కే సునీత, ఎగ్జామ్ ఆఫ్ కంట్రోలర్ మధుమతి, సుజనా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో మెడికవర్ కార్పొరేట్ వైద్య సేవలు

- మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ శ్రావణి రెడ్డి వెల్లడి

కావలి, జూన్ 5, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కావలిలో తమ సేవలను విస్తరించిందని నెలలో 15 రోజుల పాటు కావలిలో స్పెషలిస్ట్ వైద్యులు కావలికి వచ్చి వైద్య సేవలు అందించనున్నట్లు మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ శ్రావణి రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్ట ణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు డాక్టర్ శ్రా వణి రెడ్డి (పల్మానాలజిస్ట్) డాక్టర్ దీప్తి ఆళ్ల (సర్జికల్ ఆంకాలజిస్ట్) కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నెల్లూరు వంటి దూర ప్రాంతాలకు వెల్లకుండానే పట్టణ, గ్రామీణ ప్రాంత రోగులకు వైద్య సేవలు అందిం చనున్నట్లు తెలిపారు. నిపుణులైన సూపర్ స్పెషాలిటీ వైద్యులచే ప్రతి నెలలో సోమవారం, గురువారం, శుక్రవారం, శనివారాలలో కావలిలోని లైఫ్ కేర్ హాస్పిటల్, ఉమాచంద్ హాస్పిటల్, రవికాంత్ హాస్పి టల్,భాను ప్రకాష్ హాస్పటల్, అల్తాన్ హాస్పటల్, చంద్రశేఖర్ క్లినిక్‌లలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాలకు ప్రయాణించి వైద్యం చేయించుకోవడం రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా, శారీరకంగా భారంగా మారుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని, నెల్లూరు మెడికవర్ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన వైద్యులను కావలికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కావలితో పాటు కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు తదితర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. స్థానికంగా ప్రాథమిక, మెరుగైన చికిత్సలు అందిస్తూనే, ఒకవేళ అత్యవసర పరిస్థితి ఏర్పడితే అన్ని వసతులతో కూడిన నెల్లూరు మెడికవర్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్కువ ఖర్చుతో కూడిన ఈ కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలు వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్, ఊపిరితిత్తులు, నెమ్ము వ్యాధి పై అవగాహన కల్పించారు. దగ్గు దీర్ఘకాలంగా ఉన్న ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉన్నా ఆయాసం, పిల్లి కోతలు ఉన్నా డాక్టర్‌ని కన్సల్ట్ కావాలని విజ్ఞప్తి చేశారు. అలానే మహిళల్లో ఎక్కువ శాతం బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని మహిళలు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అలానే వారికి బ్రెస్ట్ పై చిన్న గదుములతో పాటు వెంట్రుకలు ఎక్కువగారాలిపోతున్నా, అలానేబరువు ఉన్నట్లుండి తగ్గినా డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ గోసల సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

పచ్చదనం ప్రగతికి మార్గం

కావలి, జూన్ 5, ప్రభాతవార్త: పచ్చదనం ప్రగతికి మార్గం అని ఓవెల్ మినర్వా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సురేష్ తెలి యజేశారు. స్థానిక రాజా వీధిలోని ఓవెల్ మినర్వా పాఠశాల నందు ప్రపంచ పర్యావ రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం ఉపాధ్యాయులతో పర్యావరణ ర్యా లీని నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రధానోపా ధ్యాయులు సురేష్ ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. చెట్లను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం పచ్చదనమే ప్రగతికి మార్గం అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల పరిసర ప్రాంతాలలో మొ క్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వం తు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు వాతావరణం అం దించేందుకు చెట్లను పెంచడం కాలుష్య నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. పట్టణం ఇన్స్పెక్టర్లు ఫిరోజ్, గిరిబాబు, సిఎండి వేణు, సీఈవో ప్రమీల,జిఎం మహదేవ్, ఈడి బాలు, డీజీఎం రఫీ, ప్రిన్సిపాల్ సురేష్, వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఎజియం జయదేవ్, ఏవో అజయ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణ భారత్ ట్రస్టులో అన్నమయ్య సంకీర్తన

వెంకటాచలం జూన్ 5 ప్రభాతవార్త వెం కటాచలంలోని స్వర్ణభారత ట్రస్టులో అన్నమయ్య సంకీర్తన నిర్వహించి నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. పద్మశ్రీ గ్రహీత ప్రముఖ ఆధ్యా త్మిక సంగీత విద్వాంసులు, అన్నమయ్య గాన గాంధర్వ, గరీ మెల్లగా బాలకృష్ణ ప్ర సాద్ కుమారుడు గరిమెళ్ళ అనిల్ కుమా ర్అన్నమయ్య సంకీర్తన స్వరాలను అలరింపజేశారు. అనిల్ కుమార్ ను వెంక య్య నాయుడు సాల్వత సన్మానించే ప్రత్యేకంగా అభినందించారు.

పచ్చదనమే భావితరాలకు వరం : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విడవలూరు, జూన్ 5 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మనకు ప్రకృతిని మన పూర్వీకులు వారసత్వంగా ఇవ్వలేదు.. మన పిల్లల నుంచి అప్పుగా తీసుకున్నాం" అనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రకృతిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారా భావితరాలకు మెరుగైన వాతావరణాన్నిఅందించవచ్చని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఇంధన పొదుపు, కాలుష్య నియంత్రణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి విజయభానురెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా కోవూరు

పిల్లో ఏఐ యాప్

కోవూరు, జూన్5 ప్రభాతవార్త : యువ పారిశ్రామిక వేత్త గుడివాడ సాయి ప్రణీత్ స్థాపించిన పిల్లో ఏఐ యాప్ ముఖ్యమంత్రి చంద్రబాబు చేత ఆవిష్కరింపబడి నేడు పొదుపు సంఘాల మహిళల కోసం మరింత ఉపయోగకరంగా రూపొందించడం జరిగిందని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. నెల్లూరు జిల్లా కోవూరులోని సంఘ మిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్రం లోనే పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరు జిల్లాలోని కోవూ రు మండలాన్ని ఈయాప్ అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పి స్తున్న ఇటువంటి మంచి సాంకేతికతను మహిళలు పూర్తిస్తాయిలో ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రం లోనే పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరు జిల్లాలోని కోవూరు జీఎం వెంకట్ మాట్లాడుతూ పొదుపు మహిళలు తమ సంఘాల పనితీరును సాంకేతికతతో పారదర్శకంగా వేగవంతంగా చేసేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ వాడడం చాలా సులభంగా ఉంటుందని, రోజువారి లావాదేవిలు , రుణాల నిర్వహణలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా ఈ యాప్ ప్రత్యేకత ఏమిటంటే సభ్యులు తమకు తెలిసిన సొంత భా షలో మాట్లాడితే చాలు.. ఆ సమాచారం పూర్తిగా యాప్‌లో నమోదై వారికి అవసరమైన వివరాలను పూర్తిగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. డిజిటల్ పరిజ్ఞానం తక్కువగా ఉన్న మహిళలు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ సాంకేతికతను ఉపయోగించుకోవచ్చన్నారు. ముఖ్యంగా ఈ యాప్ ద్వారా మహిళా సంఘాల సభ్యులు తమ గ్రూపులో ఎవరు ఎంతమొత్తం చెల్లించారు.. ఇంకా ఎంత బకాయి ఉంది. . వంటి పూర్తి ఆర్థిక వివరాలను సులభంగా తెలుసుకునేలా ఈ యాప్ రూపొందించడిందన్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రారంభం అయిన పిల్లో ఏఐ యాప్ ఇప్పటికే 20 వేలకు పైగా డౌన్‌లోడ్ సాధించడం విశేష మన్నారు. గ్రామీణ మహిళలకు కృత్రిమ మేదస్సు సాంకేతికతను చేరువ చేస్తూ డిజిటల్ సాంకేతికత దిశగా పిల్లో ఏఐ ఒక వినూత్న అడుగుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లో ఏఐ యాప్ దెవలపర్లు రామ్మోహన్, విష్ణువర్ధన్, బిజినెస్ డెవలపర్ మనోజ్, సీసీలు మురళి, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే

ఇందుకూరుపేట జూన్5 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, నాయకులు, కార్యకర్తలు తమ కష్టంతో కూటమి ప్రభు త్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించారని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. శుక్రవారం ఇందుకూరుపేట మండలంలో జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్లు (BLA), సర్ నియో జకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మహి ళకు అవకాశం ఇస్తే, కార్యకర్తలు, నాయకులు తన వెంట ఉండి 55 వేల పైచిలుకు భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తుచేసుకున్నారు. ఎన్నికలు ముగిసి, ప్రభుత్వం ఏర్పడి 24 నెలలు (రెండేళ్లు) గడిచినా కార్యకర్తల్లో, ప్రజల్లో అదే ప్రేమ, అభిమానం చెక్కుచెదరలేదని అన్నారు.

హైబ్రిడ్ మహానాడు విజయోత్సవం ఇటీవల నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమ సమయంలో తాను నియోజకవర్గంలో లేకపోయినప్పటికీ, 11 క్లస్టర్లలోని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో పసుపు పండుగలా భావించి, భుజస్కంధాలపై వేసుకుని విజయవంతం చేశారని ఎమ్మెల్యే అభినందించారు. కార్యకర్తల ఉత్సాహం కారణంగానే హైబ్రిడ్ మహానాడు నిర్వహణలో కోవూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆమె గర్వంగా ప్రకటించారు. ఈసారి మహానాడులో స్త్రీ శక్తి థీమ్‌కు ప్రాధాన్యత ఇచ్చి, మహిళలకు 33 రిజర్వేషన్ ప్రకటించారని, రాబోయే రోజుల్లో టీడీపీలో ఎంతో మంది మహిళలు నాయకులుగా ఎదగబోతున్నారని తెలిపారు.

ఇందుకూరుపేట మండలంలో అభివృద్ధి వెల్లువ గత ప్రభుత్వంలో గుంతలమయమైన రోడ్లతో ప్రజలు నరకం చూశారని, నేడు నెల్లూరుమైపాడు రోడ్డు, కొరుటూరు రోడ్డు, గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నిత్యం ప్రమాదాలు జరిగే ప్రధాన రహదారి జంక్షన్ వద్ద యుద్ధప్రాతిపదికన బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో చేసిన అవినీతిని అరికట్టి, త్వరలోనే అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా ఇళ్ల పట్టాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలను ఆధునీకరిస్తున్నట్లు వెల్లడించారు.

ఓట్ల సవరణపై దిశానిర్దేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రతి ఓటూ విజయానికి ప్రాతిపదిక అని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో మొత్తం 324 బూతులు ఉన్నాయని చెప్పారు. ఇందుకూరుపేట మండలంలో మొత్తం 48,741 ఓట్లు ఉండగా, ఇప్పటి వరకు 19,008 ఓట్ల మ్యాపింగ్ మాత్రమే పూర్తయిందని చెప్పారు. జూన్ 14 నుంచి బూత్ లెవెల్ ఏజెంట్లు (BLA), యూనిట్ ఇన్‌చార్జులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ తిరిగి 100 ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. దొంగ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని, మరణించిన వారి ఓట్లను తొలగించి, కొత్తగా వచ్చే యువత ఓట్లను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. దొంగ ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఐటీడీపీ సభ్యులు సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ, ప్రతి ఒక్కరూ మై టీడీపీ యాప్‌ను ఇన్ స్టాల్ చేసుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లేటప్పుడు కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని వివరించాలని కోరారు.

ఒకవైపు సంక్షేమం - మరోవైపు అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో గడిచిన 24 నెలల పాలనలో "సూపర్ సిక్స్" పథకాలను సూపర్ హిట్ చేశామని ఎమ్మెల్యే వివరించారు. గత ప్రభుత్వం పింఛను రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే, మన ప్రభుత్వం రాగానే అవ్వతాతలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 చొప్పున ప్రతి నెల ఒకటో తేదీనే ఇస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ తల్లికి వందనం కింద రూ.15,000 అందిస్తున్నామని చెప్పారు. అలానే మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో 24 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు తెచ్చి, 6 లక్షల ఉద్యోగాలు కల్పించామని అన్నారు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి 16,000 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. జిల్లాలో రూ. లక్ష కోట్లతో BPCL కంపెనీ, ఇఫ్కో కిసాన్‌లో రూ.13,000 కోట్లతో పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు. సాగు కాలువలను బాగు చేసి సాగునీరు అందించామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల జీవనభృతిని రూ.20,000కి పెంచామని, ఆక్వా రైతులకు తక్కువ ధరకే విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పిలుపు పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు భవిష్యత్ తరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో ఒక మొక్కను నాటాలని ఎమ్మెల్యే కోరారు. కాలుష్య రహిత వాతావరణం కోసం వీలైనంత వరకు సైకిల్ ప్రయాణాలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలానే అందరూ ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూగర్భజలాల పెంపుకు సహకరించాలని సూచించారు. అందరూ పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం ఆమె ప్రజలకు, అధికారులకు, కార్యకర్తలకు మొక్కలు పంపిణీ చేశారు. స్థానిక దేవీస్ పేటలోని కూరగాయల దుకాణాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సందర్శించారు. వారి వద్ద కూరగాయలు స్వయంగా కొనుగోలు చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్య నేతలు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, ఐటీడీపీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.